జూన్ 9, 2005

## మృతిచెందిన డిపాజిటర్ల ఖాతాలు - "వారసులకు ఖాతా సొమ్ము చెల్లింపులలో అసౌకర్యాన్ని, ఇబ్బందుల్ని నివారించండి"

డిపాజిట్‌దారుడు మరణించిన సందర్భాల్లో, నామినీ ఉన్నపుడు గాని లేదా 'ఎయిదర్ ఆర్ సర్వైవర్' నిబంధన డిపాజిట్ ఖాతాకు వర్తించినప్పుడు గాని ఖాతాలో ఉన్న సొమ్మును విడుదల చేయడానికి సరళమైన, అతితక్కువ పత్రాలు అవసరమయ్యే విధానాన్ని అనుసరించమని బ్యాంకులకు భారతీయ రిజర్వు బ్యాంకు సలహానిచ్చింది. వారసత్వ ధృవీకరణ పత్రం కోసం గాని, ఇండెమ్నిటీ బాండ్ కోసం గాని, నిర్వహణా పత్రం కోసం గాని లేదా ప్రొబేట్ పత్రం కోసం గాని పట్టుపట్టకుండా మరణించిన డిపాజిట్‌దారుని యొక్క నామినీకి లేదా 'ఎయిదర్ ఆర్ సర్వైవర్‌లో గల సర్వైవర్‌కు డిపాజిట్ సొమ్ము మొత్తాన్ని, అది ఎంతైనా సరే, విడుదల చేయాలని బ్యాంకులను రిజర్వు బ్యాంకు కోరింది. ఈ విధానం వల్ల, భవిష్యత్తులో అనేక ఇబ్బందుల్ని నివారించవచ్చు కనుక బ్యాంకులు తమ డిపాజిటర్లకు సరైన మార్గదర్శకాన్ని ఇవ్వడమే కాకుండా నామినీ సౌకర్యం మరియూ ఎయిదర్ ఆర్ సర్వైవర్ క్లాజు వలన కలిగే ఉపయోగాలపై విస్తృత ప్రచారం చేయాలని బ్యాంకు కోరింది.

నామినీ సౌకర్యంగాని, ఎయిదర్ ఆర్ సర్వైవర్ క్లాజు లేని ఖాతాల విషయంలో కేవలం ఇండెమ్నిటి బాండు మాత్రమే స్వీకరించి మరే తదితర పత్రాల కోసం డిమాండు చేయకుండా కొంత కనీస

పరిమితికి లోబడి డిపాజిట్ సొమ్ము విడుదల చేయమని బ్యాంకులను రిజర్వు బ్యాంకు కోరింది.

*రిజర్వు బ్యాంకు ఇంకా ఏమంటోంది?*

రిజర్వు బ్యాంకు ఈ విషయం జారీ చేసే ఆదేశాలు టర్మ్ డిపాజిట్లకు, సేఫ్ డిపాజిట్ లాకర్లలోని వస్తువులకు, నిధులకు కూడా వర్తిస్తాయి.

*టర్మ్ డిపాజిట్ ఖాతాలకు సంబంధించి :*

టర్మ్ డిపాజిట్ ఖాతాదారుడు మరణించిన సందర్భంలో, డిపాజిట్ కాలవ్యవధి ముగియడానికి ముందే, ఎటువంటి జరిమానా చార్జీలు లేకుండా, ఖాతాలను మూసివేయడానికి అనుమతించమని బ్యాంకులను ఆదేశించింది. దీనికి సంబంధించిన నిబంధనను, డిపాజిట్ ఖాతా దరఖాస్తులో పొందుపర్చవల్సిందిగా బ్యాంకులను కోరడం జరిగింది.

*డిపాజిటర్మరణానంతరం ఖాతాలోకి వచ్చే సొమ్ము గురించి :*

మరణించిన డిపాజిటర్ కు సంబంధించి వసూలు కావల్సిన వడ్డీలు, డివిడెండ్ వారంట్లు వంటి వాటి విషయంలో బ్యాంకులు అనుసరించాల్సిన విధివిధానాలను రిజర్వు బ్యాంకు సూచించింది. అయితే ఈ రకమైన మరణానంతర వసూళ్ళకు ఖాతాదారుని యొక్క చట్టబద్ధమైన వారసుల అనుమతిని బ్యాంకులు పొందవలసి ఉంటుంది. ఆ సందర్భంలో బ్యాంకులు “కీర్తిశేషులు శ్రీ............................ గారి యొక్క ఎస్టేట్ ఖాతా” పేరిట ప్రత్యేకమైన ఖాతాను తెరిచి, మరణానంతర వసూళ్లను అందులో జమ చేయవచ్చును. అయితే, ఈ ప్రత్యేక ఖాతా నుండి ఏ రకమైన

చెల్లింపులు చేయకూడదు. లేదా, బ్యాంకులు డిపాజిట్ దారు ఖాతాలోకి వచ్చే నిధులను అవి పంపినవారికి, డిపాజిటరు మరణించిన విషయాన్ని తెలుపుతూ, వాపసు చేయవచ్చును. అలా వాపసు పంపించిన విషయాన్ని డిపాజిటర్ యొక్క నామినీ లేదా సర్వైవర్ లేదా చట్టబద్ధమైన వారసులకు, తెలియచేయవలసి ఉంటుంది. అలా చేయడం వల్ల వారు ఆ సొమ్మును, పంపినవారి వద్ద నుండి పొందడానికి తగిన చర్యలు తీసుకొనే వీలు కలుగుతుంది.

*లాకర్స్ ఆస్తులకు సంబంధించి :*

మరణించిన డిపాజిటర్ యొక్క లాకర్ నిధులు/వస్తువులకు సేఫ్ కష్టడీ కోసం ఇచ్చిన వస్తువులకు కూడా ఇవే నిబంధనలు వర్తిస్తాయని, నామినీలను/సర్వైవర్ వ్యక్తులను లాకర్లు/సేఫ్ కష్టడీ వస్తువుల వద్దకు అనుమతించేటప్పుడు ఈ నిబంధనలను పాటించాలని బ్యాంకు పేర్కొంది.

*క్లెయిమ్‌ల పరిష్కారానికి నిర్దేశించిన కాలవ్యవధి:*

డిపాజిటర్ మరణ ధృవీకరణ పత్రం, తన గుర్తింపు పత్రంతో సహా సమర్పించిన క్లెయిం అందిన 15 రోజుల్లోగా ఎయిదర్ ఆర్ సర్వైవర్ క్లాజులోని సర్వైవర్‌కు గాని, నామినీకి గాని చెల్లింపులు చెయ్యాలని రిజర్వు బ్యాంకు బ్యాంకులను కోరింది.

*బ్యాంకులు ఇంకా చేయాల్సి ఉంటుంది?*

బ్యాంకులు మరణించిన ఖాతాదారుల/లాకర్ కిరాయిదారుల వారసుల నుండి వచ్చిన క్లెయిమ్ వివరాలను, 15 రోజులకు మించి అపరిష్కృతంగా ఉన్న క్లెయిమ్‌ల వివరాలను, వాటికి సంబంధించిన

కారణాలతో సహా, తమ డైరెక్టర్ల బోర్డు యొక్క 'ఖాతాదారుల సేవా సంఘానికి' నివేదించవలసి ఉంటుంది. రిజర్వు బ్యాంకు ఆదేశాలు/సూచనల ప్రాతిపదికగా ఇటువంటి మరణానంతర క్లెయింల పరిష్కారానికి తగిన విధివిధానాలకు రూపొందించవలసిందిగా ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ వారిని బ్యాంకు అభ్యర్థించింది. నామినీ సౌకర్యం వల్ల కలిగే ఉపయోగాలను విస్తృతంగా ప్రచారం చేసి, ఖాతాదారులకు ఈ విషయంలో తగురీతిలో సలహాలు ఇవ్వాలని బ్యాంకులను రిజర్వు బ్యాంకు కోరింది.

**అల్పన కిల్లావాలా**
చీఫ్ జనరల్ మేనేజర్

పత్రికా ప్రకటనః 2004 - 2005/1298